క్లుప్తంగా

అయ్యప్పకు పూజలు



జంగారెడ్డిగూడెం: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్న సమారాధన ఏర్పాటుచేశారు. కార్యక్రమాల్లో ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి, సెక్రెటరీ గంగు జగన్‌మోహన్‌రెడ్డి, కోశాధికారి కూనా పార్వతి, నెక్కలపూడి సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

నేడు బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

జంగారెడ్డిగూడెం: స్థానిక అశ్వారావుపేట రోడ్డులో కొలువైన శ్రీ సుందర బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఉదయం 8.49 గంటలకు కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. భక్తులంతా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కర్రి శ్రీరామ రెడ్డి, సుగుణ దంపతులు కోరారు.

పాస్టర్ల అసోసియేషన్ సమావేశం

బుట్టాయగూడెం: స్థానిక క్రీస్తు సంఘ మందిరంలో బుధవారం మండల పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పోలవరం నియోజకవర్గ మైనారిటీ సెల్ కోఆర్డినేటర్ బండి విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ తమ పార్టీ క్రైస్తవుల విధానాలను గౌరవిస్తూ క్రైస్తవులకు అండగా ఉంటుందన్నారు. జిల్లా కాంగ్రెస్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్‌గా ఎ.ఏసుపాదంను నియమించినట్టు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిడిపి కుటుంబరావు, పాస్టర్లు దావీదు, జార్జిముల్లర్, జోసఫ్ కుమార్, ఇస్సాక్, తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథపేటలో డ్రెయిన్ నిర్మాణం



డ్రెయిన్ నిర్మిస్తున్న దృశ్యం

పోలవరం రూరల్: పోలవరం పంచాయతీ పరిధిలోని జగన్నాథపేటలో వర్షం నీరు, మురుగు నీరు వెళ్లే విధంగా పక్కా డ్రెయిన్ నిర్మిస్తున్నారు. మండల పరిషత్ నిధుల రూ.25 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టారు. సుమారు 120 మీటర్ల పొడవున పెద్ద డ్రెయిన్ నిర్మాణం పనులకు సంబంధించి అడుగు భాగంలో కాంక్రీట్ పనులు చేస్తున్నారు. డ్రెయిన్ నిర్మాణంలో ముంపు పరిస్థితి ఉండదని చెబుతున్నారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ప్రతిష్ఠకు సిద్ధమైన ఏకశిలా ధ్వజస్తంభం

కొయ్యలగూడెం: సీతంపేట శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి శివాలయంలో గురువారం ఉదయం 8.18 గంటలకు ప్రతిష్ఠించనున్న ధ్వజస్తంభ ఉత్సవాలలో భాగంగా బుధవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ చండీశ్వర శివలింగంతో పాటు వినాయక, కాలభైరవ, జంట సర్పదేవతలతో పాటు ప్రతిష్ఠించనున్న వివిధ దేవతామూర్తుల విగ్రహాలకు జలాధివాసం, క్షీరాధివాసం, తదితర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హోమశాల వద్ద హోమగుండంలో ద్రవ్యాలను సమర్పించారు.

7న బీసీల సదస్సు

ఏలూరు రూరల్ : ఈ నెల 7న ఉదయం 10 గంటలకు ఏలూరు ఏటిగట్టు వద్ద యాదవ సంక్షేమ సంఘం భవనంలో బీసీల అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు ఆంధ్రప్రదేశ్ బీసీ కులాల ఐకాస ప్రధాన కార్యదర్శి మార్గాని శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 3 కోట్ల మంది బీసీలు బలమైన సామాజిక వర్గంగా ఉన్నప్పటికీ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలతో పాటు అనేక రంగాల్లో వెనకబడి పోయారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఏలూరు నగరంలోని 20 కులాల నాయకులతో చర్చించామని తెలిపారు. బీసీల్లో చైతన్యం తీసుకొచ్చి, కులాల వారీగా సమస్యలపై చర్చించేందుకు సదస్సు ఏర్పాటుచేశామని వివరించారు. అనంతరం బీసీల సంక్షేమం కోసం యాక్షన్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తామని, బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులంతా హాజరుకావాలని కోరారు.

కూటమి ఏడాది పాలన ఎండమావి

- మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- కొయ్యలగూడెం, చింతలపూడి కేంద్రాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణుల భారీ ర్యాలీ



కొయ్యలగూడెం : తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ శ్రేణులు



చింతలపూడి : ర్యాలీలో నినాదాలు చేస్తున్న పార్టీ ఇన్‌చార్జి కంభం విజయరాజు, పార్టీ శ్రేణులు

కొయ్యలగూడెం: ఏడాది పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వ పాలన ప్రజల ఆశలకు ఎండమావిగా మారిందని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొయ్యలగూడెంలో బుధవారం బాలరాజు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన 143 హామీలను కూటమి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. దగాకి, మోసానికి, వంచనకు, వెన్నుపోటుకు ఒక రూపం దాల్చితే అది నారా చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ఆర్భాటపు తండ్రికి ఉత్త పుత్రుడు, దత్తపుత్రుడుగా నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌లు మారారని తెలిపారు. కూటమి ప్రభుత్వం పాలన ఏడాదిలోపే ప్రజల్లో పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి అనంతరం రెండున్నరేళ్లకు పైగా హైదరాబాద్‌కు పరిమితమైన చంద్రబాబు తిరిగి రాష్ట్రంలోకి రావడానికి దత్తపుత్రుడు వచ్చే వరకు దిక్కు లేకుండా పోయిందని అన్నారు. రెండున్నర సంవత్సరాల కరోనా విలయంలో దేశంలోని ఇతర రాష్ట్రాల పేదలు పూట గడవడానికి కష్టాలు పడగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖంగా బతకగలిగారని గుర్తుచేశారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఏఒక్క సారి కూడా సొంత బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని వివరించారు. ఏదో ఒక పార్టీ ప్రాపకం పొందటం, తదుపరి వారితో విభేదించడం మళ్లీ అవసరానికి జత కట్టడం చంద్రబాబు నయవంచనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఏ సమయంలో వచ్చినా రిటర్న్ గిఫ్ట్ తీసుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు జగన్‌మోహన్ రెడ్డి, ఆయన అమలు చేసిన పథకాలపై దుష్ప్రచారాలను చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ పోలవరం నియోజకవర్గం మండలాల కన్వీనర్లు తుమ్మలపల్లి గంగరాజు, రావు వినోద్, తాండ్ర రాజేష్, బుగ్గా మురళి, అల్లూరి రత్నాజీ, చందా ప్రసాద్, జిల్లా నాయకులు మంతెన సోమరాజు, గొడ్డటి నాగేశ్వరరావు, దాసరి విష్ణు, కామినేని వెంకటేశ్వరరావు, తాళ్లూరి ప్రసాద్, ఆరేటి సత్యనారాయణ, వాసిరెడ్డి మధు, షేక్ సయ్యద్ బాజీ, చిక్కాల దుర్గాప్రసాద్, ప్రేమ్ కుమార్, ఎంపీపీలు సుంకర వెంకటరెడ్డి, గంజిమాల రామారావు, జెడ్పీటీసీలు మోడియం రామ తులసి, కులుమ హేమ కుమారి, మల్లం వసంత రావు, పొగాకు బోర్డు రైతు సంఘం అధ్యక్షుడు గంటాశాల గాంధీ, నూకల రాము, సంకు కొండ, మునిశెట్టి వేదకుమారి, ఘంటసాల సీనమ్మ, చిడిపి రవి, ఏలేటి చంద్రం, దూలపల్లి కాంతారావు, కంచర్ల సత్యనారాయణ, మందపాటి రామకృష్ణ, పసుపులేటి రాంబాబు, జుంగ బాబ్జి, ఎస్కే మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదాం

మాజీ హోం మంత్రి వనిత



ద్వారకాతిరుమల: నల్లజర్లలో నిరసన ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

ద్వారకాతిరుమల: రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని మాజీ హోం మంత్రి తానేటి వనిత పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వనిత ఆధ్వర్యంలో గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. వనిత నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ శ్రేణులతో కలిసి ఎస్ఆర్‌కే కళాశాల నుంచి తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా తరలి వెళ్లారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచి ఏడాది పూర్తయిందన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి వైఎస్సార్ సీపీ నేతలను వేధించడమే పనిగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. అధికారం కోసం నోటికొచ్చిన హామీలు ఇచ్చారని, సూపర్ సిక్స్ హామీల అమలును విస్మరించారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, నేతలు పోల్కంపల్లి అనీల్, దాకారపు బంగారమ్మ, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, బొండాడ వెంకన్నబాబు, పెద్దిరెడ్డి జ్యోతిశ్రీనివాస్, చెలికాని బుల్లియ్య, చెలికాని ప్రవీణ్, బిరుదుగడ్డ బజారియ్య, దాసరి ఏసురత్నం, దాసరి రాంబాబు, మల్లెపూడి నాగమణి, గుర్రాల లక్ష్మణ్, షేక్ భాషా, మానుకొండ కన్నయ్య, గంటా శ్రీను, షేక్ ఇస్మాయిల్, భోగరాజు సాయికృష్ణ, పెద్దిన దిలీప్, ప్రత్తిపాటి యోహాను, గుమ్మడి శ్రీను, చిట్టిబాబు, గోపా నాగేశ్వరరావు, దొప్పసాని రాధాకృష్ణ, రాంబాబు, కృష్ణారెడ్డి, ఉక్కుర్తి వెంకట్రావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, చిలుకూరి చంద్రం, పొనమాల ఉమామహేశ్వరరావు, కొల్లి సుబ్బారావు, రుద్ర శివ, దూలపల్లి ప్రసాద్, కేశవాచారి, పసుపులేటి ఏసుబాబు, అగ్గియ్య, లక్కాబత్తుల సిద్ధిరాజు, డీజే రాజు, చిలకా సతీష్ తదితరులున్నారు.

వెన్నుపోటు దినం కార్యక్రమానికి తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

బుట్టాయగూడెం: ఏడాది పాలనలో చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలు, అన్యాయాలపై వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం కొయ్యలగూడెంలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల నుంచి ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బుట్టాయగూడెం నుంచి పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్‌బాజీ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, గగ్గులోతు మోహన్‌రావు, నాయకులు తాళ్లూరి ప్రసాద్, తెల్లం చిన్నారావు, తెల్లం దేవరాజు, బానోతు కృష్ణనాయక్, నక్కా శివాజీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జీలుగుమిల్లి మండలం నుంచి పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, నాయకులు సామ్యూల్, ఘన, వీరంగి వెంకటేశ్వరరావు, బూరుగు ప్రేమ్‌కుమార్, గంటసాల గాంధీ, చిట్టిబొమ్మ శ్రీనివాస్, నట్టే శ్రీను, టోని, ఆకుల రవి, ములకాల బాబు, మురళీరెడ్డి, మంగరాజు, తదితరులు తరలివెళ్లారు.

పోలవరం నుంచి..

పోలవరం రూరల్: వెన్నుపోటు దినం కార్యక్రమానికి పోలవరం మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఎంపీపీ సుంకర వెంటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ ఆధ్వర్యంలో కొయ్యలగూడెం తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్టు నాయకులు తెలిపారు.

కుక్కునూరు నుంచి..

కుక్కునూరు: వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కొయ్యలగూడెంకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత నిరసన కార్యక్రమానికి హాజరైన భారీ జన సందోహాన్ని చూసి తెలుసుకోవచ్చన్నారు.

కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

చింతలపూడి : చింతలపూడిలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతమైంది. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏలూరు – చింతలపూడి ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ఉదయం 9 గంటలకే ర్యాలీ ప్రారంభించాల్సి ఉన్నా, పోలీసులు 11 గంటల వరకు ర్యాలీకి అనుమతి ఇవ్వలేదు. స్థానిక మార్కెట్ యార్డ్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఎండను సైతం లెక్క చేయకుండా పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై నినాదాలు చేశారు. ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి విజయరాజు, పార్టీ మహిళా నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని విజయరాజు తహసీల్దార్ డి.ప్రమద్వరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ కూటమి వచ్చి ఏడాది పూర్తయినా ఒక్క హామీనీ నెరవేర్చకపోవటం వెన్నుపోటు కాదా అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏడాదిలో అమలు చేస్తే కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం కక్షపూరిత వేధింపులకు పాల్పడుతూ రెడ్‌బుక్ రాజ్యాంగానికి తెరలేపిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీవీఆర్ చౌదరి, జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి , జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కేసరి సరితా భాస్కర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు సీహెచ్ జ్ఞానారెడ్డి, అంగన్‌వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలు సాయిల స్వాతి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కె.చండీప్రియ, జెడ్పీటీసీలు, ఎం నీరజా సుధాకర్, కమిడి రమేష్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, లింగపాలెం మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్, కె.కోట మండల కన్వీనర్ మిడతా రమేష్, పొన్నాల అనిత, లింగపాలెం మండల కన్వీనర్ కొఠారు మోహన్, ఎస్ కాంతారావు, ఎం ఇమ్మానియేలు, ఎ సుబ్బారావు, సొంగా సందీప్, ఎం దిలీప్, కొప్పుల నాగేశ్వరరావు, ముసునూరి వెంకటేశ్వరరావు, రామరాజు నాయక్, సర్పంచ్ రామకృష్ణారావు, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, కె.దినేష్‌రెడ్డి, ఎస్ భరత్‌రెడ్డి, సీహెచ్ నాగేశ్వరరావు, గిరి భోగారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చింతలపూడి తరలిన పార్టీ శ్రేణులు

జంగారెడ్డిగూడెం: వెన్నుపోటు దినం కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా చింతలపూడికి తరలివెళ్లారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన బత్తినలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. చింతలపూడికి వెళ్లి వారిలో రీజనల్ బూత్ కమిటీల కన్వీనర్ బీవీఆర్ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, ఏలూరు జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీను, కౌన్సిలర్లు ఎల్‌వీఆర్, ఉగ్గ దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, పార్టీ నాయకులు బత్తిన చిన్న, పాములపర్తి శ్రీను, కొండవీటి చిట్టిబాబు, చిప్పాడ వెంకన్న, గంజి వినోద్, షేక్ రఫీ, పళ్ల వెంకటరమణ, కొండాబత్తుల నరేంద్ర, పెసరగంటి త్రిమూర్తులు, చింతకాయల అచ్చిరాజు, తమ్మిశెట్టి సాయినాథ్, షేక్ బాజీ, వెన్నపూస శ్రీనివాస్ రెడ్డి, చిన్ని వీరబాబు, షేక్ అఫీజ్, బండారు వెంకటేశ్వరరావు, తెల్లగొర్ల సోమరాజు, మోజేష్ తదితరులు ఉన్నారు.



బుట్టాయగూడెం: నిరసన వ్యక్తం చేస్తున్న జీలుగుమిల్లి శ్రేణులు



చింతలపూడి : నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నేతలు



జంగారెడ్డిగూడెం: చింతలపూడి తరలివెళుతున్న పార్టీ నాయకులు



కుక్కునూరు : కొయ్యలగూడెంలో ప్లకార్డులతో నినదిస్తున్న కుక్కునూరు పార్టీ శ్రేణులు

విస్తరిస్తున్న క్యాన్సర్ మహమ్మారి



డాక్టర్ నాగేశ్వరరావుని సత్కరిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: భవిష్యత్తులో ప్రపంచంలోనే సగం మందికి వివిధ రకాల క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని రాజమండ్రికి చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం కమ్యూనిటీ పారా మెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్, పీఎంపీ అఫ్ ల్యాండ్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్ నివారణకు ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పడాలన్నారు. క్యాన్సర్‌ను గుర్తించడం వల్ల ప్రాణాపాయ పరిస్థితుల నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనందం సుబ్బారావు, కార్యదర్శి మురళి సతీష్, నాగేశ్వరరావును సత్కరించారు.

వైభవంగా వార్షికోత్సవాలు



కుంకుళ్లమ్మవారు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఉపాలయం, క్షేత్ర దేవతగా విరాజిల్లుతోన్న శ్రీ కుంకుళ్లమ్మ ఆలయంలో వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి గణపతి పూజ, సర్వతోభద్ర మండలి ఆరాధన, మూలమంత్ర అనుష్ఠానం అనంతరం హోమాలు అర్చకులు, పండితులు అట్టహాసంగా నిర్వహించారు. గురువారం ఆలయంలో జరగనున్న పూర్ణాహుతితో ఈ వార్షికోత్సవ వేడుకలు ముగుస్తాయని ఆలయ ఈఓ ఎన్‌వీ సత్యనారాయణ మూర్తి తెలిపారు. భక్తులంతా ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

పెళ్లి కానుక అందజేత



పెళ్లి కానుకను అందజేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో కంచర్ల అచ్చయ్య వెంకట రావమ్మ కల్యాణమస్తు ట్రస్టు ద్వారా పెళ్లి కానుక బుధవారం రాజమండ్రికి చెందిన సత్యవరపు పద్మశ్రీకి అందజేసినట్టు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ప్రగళ్లపాటి కాశి, ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి రాంబాబు తెలిపారు. అద్దంకి రఘు తన అమ్మమ్మ తాతయ్య జ్ఞాపకార్థం పేద ఆర్యవైశ్యులకు వివాహ కార్యక్రమం నిమిత్తం పెండ్లి సూత్రాలు, కాళ్ల కడుగు పళ్లెం, చెంబు, వధూవరులకు నూతనవస్త్రాలు, ఆవు పాలు ప్యాకెట్, జీలకర్ర అందించినట్టు చెప్పారు.

ప్రజా సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ



సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తున్న పీఓ

బుట్టాయగూడెం: మండలంలోని కేఆర్‌పురం ఐటీడీఏలో బుధవారం ఐటీడీఏ పీఓ కె.రాములు నాయక్ పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. తమ గ్రామానికి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి కృషి చేయాలని బుట్టాయగూడెం మండలం కేఆర్‌పురం సర్పంచ్ ఉయికే బొజ్జి ఆధ్వర్యంలో గిరిజనులు పీఓకు వినతిపత్రం అందజేశారు. కేఆర్‌పురం పంచాయతీ పరిధిలో పోడు వ్యవసాయం చేసే అర్హులైన 170 మంది గిరిజనులకు పట్టాలివ్వాలని కోరారు. పలు గిరిజన మండలాల నుంచి పలు వినతిపత్రాలను పీఓకు అందజేశారు.

కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

చింతలపూడి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌సీసీ ఆధ్వర్యంలో వకృత్వ పోటీలను నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు వేయించి వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమాలు జూన్ 21నయోగా దినోత్సవం వరకు నిర్వహిస్తామని ఎన్‌సీసీ అధికారిని లెఫ్టినెంట్ జి.జీవన్‌మానిక తెలిపారు. ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

షెడ్ల నిర్మాణానికి విరాళం



షెడ్ల నిర్మాణానికి విరాళం అందించిన దాతలు

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మ ఆలయంలో షెడ్ల నిర్మాణానికి దాతలు సహకరిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక పోలుపర్తి కన్నారావు విజయలక్ష్మి దంపతులు రూ. 50,126, కేతిరెడ్డి అప్పలనాయుడు జ్ఞాపకార్థం ఆయన భార్య వరలక్ష్మి, కుమారుడు వెంకటరమణ రూ. 50,116లు విరాళంగా అందజేశారని పేర్కొన్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై కళాజాత

ఏలూరు టౌన్: ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు ఏలూరు కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఆఫీస్ పర్యవేక్షణలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలపై కళాబృందాలు ప్రదర్శనలు నిర్వహించాయి. ఏలూరు కొత్త బస్టాండ్ సెంటర్, ఎఫ్‌సీఐ గోడౌన్స్‌లో కళాజాత నిర్వహించారు.

సుజుకి న్యూ యాక్సెస్ 125 విడుదల



న్యూ యాక్సెస్ 125ను లాంచ్ చేస్తున్న శేషు

ఏలూరు (టూటౌన్): శ్రీ కృష్ణా సుజుకి ఆధ్వర్యంలో హోటల్ ఎస్ ఏలూరులో న్యూ యాక్సెస్ 125 టీఎఫ్‌టీ కలర్డ్ డిస్‌ప్లే వేరియంట్ ద్విచక్ర వాహనాన్ని విడుదల చేశారు. అధునాతన ఫీచర్లతో దీనిని లాంచ్ చేశారని, దీనికి ఏడేళ్ల ఎక్స్‌టెండెడ్ వారంటీ ఉందని, వంద మంది లక్కీ విన్నర్లతో పాటు గ్యారంటీ రివార్డుగా రూ.5 వేలు అందిస్తున్నామని శ్రీ కృష్ణా గ్రూప్స్ అధినేత నారా శేషు తెలిపారు. కార్యక్రమంలో సుజుకి కంపెనీ సేల్స్ అండ్ సర్వీస్ రీజనల్ మేనేజర్లు శివరామకృష్ణ, సునీల్, ఏరియా సేల్స్ మేనేజర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ చోరీ

జంగారెడ్డిగూడెం: వేగవరం పడమటి వీధికి చెందిన బల్లే శ్రీను ఈ నెల 3న సాయంత్రం తన మోటార్ సైకిల్‌ను ఇంటి ముందు పార్క్ చేసి లోపలికి వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి కనిపించలేదన్నారు. బుధవారం శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్సై షేక్ జబీర్ తెలిపారు.